## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 07-08-2017.**

# వినాయక పందిళ్ళ ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

ది.25.8.17న జరుగనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని విజయవాడ నగరంలో వినాయక పందిళ్ళు/మండపాలు ఏర్పాటు చేసుకునే ఉత్సవ నిర్వహకులు తప్పని సరిగా ముందస్తు పోలీసు అనుమతి పొందాలని తెలియజేస్తున్నాము. అనుమతి కొరకు పోలీస్ కమీషనర్ కార్యాలయం నందున్న యు.పి.ఎస్.సి. (యూనిఫైడ్ పోలీస్ సర్వీస్ సెంటర్) నందు దరఖాస్తులు సమర్పించాలి. సమర్పించిన దరఖాస్తులను పూర్తిగా పరిశీలించిన మీదట అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాము. యు.పి.ఎస్.సి. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయును.

పండుగ రోజు నుండి జరిగే ఈ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు ప్రమాదాలు జరుగకుండా మరియు ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ క్రింది తెలియజేసిన కొన్ని నియమ నిబంధనలు మరియు భద్రతా చర్యలను ఉత్సవ నిర్వహకులు పాటించాలని తెలియజేస్తున్నాము.

**గమనిక :-** అర్జీను పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఉన్న యు.పి.యస్.సి.లో ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.

**<u>నియమ నిబంధనలు, ముందస్తు జాగ్రత్తలు :</u>**

⇨ వినాయక “విగ్రహ ప్రతిష్ఠ పందిళ్ళను” ఏర్పాటు చేసుకోవడానికి మరియు “ఊరేగింపునకు” తప్పని సరిగా పోలీసు వారి అనుమతి తీసుకోవాలి.

⇨ ప్రజల సౌకర్యార్థం వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటుకు వివిధ శాఖల వారి నుండి కాకుండా పోలీస్ శాఖ మిగతా శాఖలు అనగా మున్సిపాలిటి, ఫైర్ మరియు పంచాయితీ శాఖల సమన్వయంతో వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.(అనగా పోలీస్ శాఖ వినాయక చవితి పందిళ్ళ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జరుగుతుంది.)

⇨ పోలీస్ వారికి అర్జీపెట్టు సమయంలో యు.పి.ఎస్.సి. కార్యాలయం నందు ఉన్న దరఖాస్తు ఫారంలోని అన్ని కాలములను (అన్ని వివరములు) పూరించవలెను.

⇨ ప్రతి పోలీస్‌స్టేషన్ ఏరియాకి ఒక పోలీస్ అధికారిని మిగతా శాఖలు మరియు మండపాల ఆర్గనైజింగ్ కమిటి వారితో సమన్వకర్తగా వ్యవహరించడానికి నియమించడం జరుగుతుంది. ఆర్గనైజింగ్ కమిటి వారికి ఏవిధమైన సమస్య లేక సందేహాలు వచ్చినా ఈ సమన్వయ అధికారిని గాని, ఆ ఏరియా పోలీస్‌స్టేషన్‌ని గాని, లేక 100కు గాని సంప్రదించవల్సిందిగా కోరుతున్నాము.

⇨ మండపాల వద్ద శబ్ధకాలుష్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నింబంధనలు 2000 ప్రకారం రెసిడెన్సియల్ ఏరియా నందు పగలు 55, రాత్రి 45 డెసిబల్స్‌కు మించకుండా ఉండే విధంగా బాక్స్ టైపు స్పీకర్లను ఉపయోగించాలి. లౌడ్ స్పీకర్లను ఎట్టిపరిస్థితులలోను ఉపయోగించరాదు.

⇨ బాక్స్ స్పీకర్లను ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలి. మైక్ /స్పీకర్స్ యొక్క ధృవతరంగాలు శబ్ధకాలుశ్య క్రమబద్ధీకరణ మరియు నియంత్రణ నిబంధనలు 2000 ప్రకారం ఏర్పాటు చేసుకోవాలి.

⇨ విగ్రహాల ఎత్తు, బరువు, ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య, నిమజ్జనం చేసే తేదీ, సమయం, నిమజ్జన మార్గం మరియు విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలి. బాక్స్ టైపు స్పీకర్లు వాడుచున్నది లేనిది తప్పనిసరిగా తెలియజేయవలెను. ఉపయోగించినచో ఉపయోగించు తేదీలను తెలియజేయవలెను.

*(మిగతా 2వ పేజీలో ...)*

⇨ భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారు కాపలా ఉండాలి. మండపాల వద్ద ఏ విధమైన అగ్ని ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు నీరు, ఇసుకను ఏర్పాటు చేసుకుని తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

⇨ మండపం యొక్క పటిష్టతను దృష్టిలో ఉంచుకుని పూజ నిర్వహించే సమయంలో మండపంపై ఎక్కువ మంది జనం లేకుండా చూడాలి. విగ్రహ పందిళ్ళ చుట్టుప్రక్కల వాహనాలను పార్కింగ్ చేయరాదు. పందిళ్ళకు దూరంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలి.

⇨ వినాయక పందిళ్ళు గాని, విగ్రహం పెట్టే ప్రదేశం గాని రోడ్డుపైన ఉండరాదు. బ్యానర్లు కాని, ఫ్లెక్సీలు గాని రోడ్డుపైన పెట్టరాదు. వినాయక పందిళ్ళ వలన ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించరాదు.

⇨ ఉరేగింపు సమయంలో ఇతర కులాలకు వ్యతిరేఖంగా నినాదాలు చేయడం, ప్లకార్డులు మరియు బ్యానర్లు ప్రదర్శించడం చేయరాదు. అలాగే ఉరేగింపుతో పాటు వెళ్ళే మతనాయకులు వేరే మతాలకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇవ్వకుండా మత సామరస్యం పాటించాలి.

⇨ పందిళ్ళు ఏర్పాటుకు మరియు ఉరేగింపు సమయంలో వినియోగించే స్పీకర్లు మరియు యాంపిల్ వైర్ సిస్టమును ముందుగా తనిఖీ చేసిన అనంతరం వినియోగించాలి.

⇨ ఆయా పరిసర ప్రాంతాల్లో అనుమానిత క్రొత్త వ్యక్తుల సమాచారం గురించి గాని వదలి వేసిన వస్తువుల గురించి గాని ఉత్సవ నిర్వహకులు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలి.

⇨ వినాయక చవితి పందిళ్ళలో ఎలక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ జరుగకుండా వైరింగ్‌ను జాగ్రత్తగా చేయించుకోవాలి.

⇨ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాల్‌లు/రంగులు చల్లడం, లౌడ్‌స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు.

⇨ ఉరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు ఎక్కువ శబ్ధము వచ్చే వాయిధ్యాలు అనగా తీన్‌మార్ మొదలుగునవి అనుమతించరాదు.

⇨ ప్రజల సౌకర్యార్థం సీతమ్మవారి పాదాల వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.

⇨ విగ్రహ ఉరేగింపు సమయంలో భారీ వాహనాలు పెట్టరాదు. లారీల పైగాని ట్రైలర్స్ పైగాని ఆర్కెస్ట్రా వినియోగించరాదు.

⇨ ఉరేగింపు సమయంలో కర్రలు, ఇతర ఆయుధములు ధరించి పాల్గొనరాదు.

⇨ ప్రదర్శనలో చూపిన సమయం రూటు ఖచ్చితంగా పాటించవలెను.

⇨ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన అర్జీదారుడు మరియు కార్యనిర్వాహకులు భాధ్యత వహించవలెను.

⇨ ఊరేగింపు సమయంలో ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా రద్దీని నివారించేందుకు మరియు భద్రత కొరకు తగినంత మంది వాలంటీర్లను ఉత్సవ నిర్వహకులు ఏర్పాటు చేసుకోవాలి.

⇨ విజయవాడ నగరం ఎంతో సుందరంగా తయారు చేయడం జరుగుతోంది. ప్రజలందరూ మన నగరాన్ని ఇంకా సుందరంగా ఉండేందుకు కృషిచేయాలని కోరుకుంటున్నాము.

వినాయక ఉత్సవ వేడుకల సందర్భంగా నగర ప్రజలకు మరియు నగరంలో ట్రాఫిక్ పరిస్థితికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఉత్సవ నిర్వహకులు పైన పేర్కొన్న ముందస్తు జాగ్రత్తలు పాటించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని తెలియజేస్తున్నాము.

-- xx --